RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 06 శనివారం సంపుటి : 28 సంచిక : 72

# ఆర్య వైశ్యులంతా అన్నా కు మద్దతేమి కాదు!

## అడ్డుగోడలా మారిన వక్కలగడ్డ



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం నియోజకవర్గ రాజకీయాలు సామాన్యులకు ఒక పట్టాన అంతు పట్టడం లేదు.రోజురోజుకు సమీకరణలు మారుతుండడం, బయటికి మాట్లాడే వాళ్లంతా లో లోన ఏదో చేస్తుండడం ఇక్కడ నిశితంగా గమనించాల్సిన విషయం. ఎవరు ఎటువైపు ఉన్నారు? ఎవరెవరు ఎవరికి మద్దతిస్తున్నారు? మార్కాపురంపట్టణంలో పరిస్థితి ఇంత కన్నా అధ్వానంగా మారింది. ఉదయం పూట ఒక నాయకుడు దగ్గర, సాయంత్రానికి మరో నాయకుడి దగ్గర చిన్న చిన్న నాయకులు ప్రత్యక్షమవుతుండడం ఆందోళన కలిగించే విషయం. నిజానికి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించగానే ఆర్యవైశ్యులంతా పోలో మంటూ అన్నాకు మద్దతిస్తారు, ఇక ఆయనకుఅడ్డే లేదు అంటూ ప్రచారం జరిగిపోయింది.అయితే రాను రానుపరిస్థితి కాస్త తారుమరవుతూ వస్తోంది. అధిక భాగం వైసీపీకి పోల్ అవచ్చేమో కానీ, వైశ్యులంతా అన్నాకు మద్దతుగా లేరనేది స్పష్టంగా కనిపిస్తున్న చిత్రం. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్న ఆ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున ఇక్కడ చెప్పుకోవాల్సిన కీలకమైన నాయకుడు.ఆర్యవైశ్య ప్రతినిధిగా టిడిపిలో నియోజక వర్గ స్థాయిలో రాజకీయాలు నెరుపుతున్న వక్కలగడ్డ, అన్నాకు గొంతులో వెలక్కాయల అడ్డుపడ్డాడు. నిజానికి అన్నా రాంబాబుకు,మల్లికార్జున మధ్య మంచి బంధాలే ఉండేవి. అయితే రాజకీయాలు ఎలాంటి వారిని ఎలాగైనా మార్చేస్తాయని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. మల్లికార్జున టిడిపిలో కీలకంగా ఉంటూ, తమ నాయకుడు కందుల నారాయణరెడ్డిని గెలిపించేందుకు శాయ శక్తులా కృషిచేస్తున్నాడు,ఇంకా చెప్పాలంటే శక్తికి మించి పనిచేస్తున్నాడు. మరోవైపు ఆర్యవైశ్యులంతా అన్నాకు వెన్నంటి ఉంటారంటూ వస్తున్న ప్రచారం అడ్డుకట్ట వేస్తూ వక్కలగడ్డ తనదైన శైలిలో వైశ్య అనుచరులను టిడిపి వైపు మలుస్తున్నాడు. దీనితో 60 శాతం వైశ్యులు వేస్తే చాలా గొప్ప అనే పరిస్థితి మార్కాపురంలో నెలకొంది. నిజానికి ఆర్యవైశ్యులు ఎక్కువ మంది కందులకి టచ్ లో ఉంటారు. అయితే వైసీపీ నుండి ఆర్యవైశ్య ప్రముఖ నాయకుడు అన్నా రాంబాబు బరిలో ఉండడంతో ఇక్కడ పరిస్థితి తలకిందులుగా మారింది. పూర్తిగా వైశ్యులంతా అన్నా రాంబాబుకి మద్దతిస్తారు అనే ధోరణి నుండి కాదు ఎక్కువ భాగం పోలవచ్చు అనే పరిస్థితి కనిపిస్తుంది. దాదాపు 40 శాతం మంది వైశ్యులు టిడిపి లోనే ఉన్నారు అని చెప్పే పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తుంది. దీనికి అంతటికి కారణం వక్కలగడ్డ మల్లికార్జున అనేది సుస్పష్టం.టిడిపిలో కొందరు వైశ్య నాయకులు ఉన్నప్పటికీ వారి ప్రభావం అంతంత మాత్రమే మహా అయితే కుటుంబం లేదా నాలుగు కుటుంబాలకు చెప్ప గల పరిస్థితి. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో వైశ్యుల ప్రతినిధిగా, వైశ్య నాయకుడిగా వక్కలగడ్డ మంచి మార్కులు కలిగి ఉన్నాడు. దీంతో ఆయన మాటతోటి చాలామంది వైశ్యులు, టిడిపికి ఓట్లు వేసే పరిస్థితి కనిపిస్తుంది. వైశ్యులంతా ఒకే వైపు అనే పరిస్థితిని వక్కలగడ్డ దాదాపు చెరిపివేశారు. తాళ్లపల్లి సత్యనారాయణ, ఆలంపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు కూడా తమ శక్తి మేర టిడిపికి వైశ్య ఓట్లు పడేలా కృషి చేస్తున్న తీరు గమనించాల్సిన విషయం.వీరందరి కృషి ఎంత మేర ఫలిస్తుందో ఏమో కానీ, అన్నాకు అంతా ఒకే అనే పరిస్థితి మాత్రం ఇక్కడ ఏమాత్రం కనిపించడం లేదు.అలాగేరెడ్లంతా కందులకే చేస్తారని చెప్పడం కూడా అతిశయోక్తి అవుతుందేమో.రెడ్లు జగన్ కు, పార్టీకిప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం.మొత్తం మీద వక్కలగడ్డ తన రాజకీయ వ్యూహంతో అన్నా కు సాలీడు ఓటు బ్యాంకు లేకుండా చేశాడనేది వాస్తవం.

## మార్కాపురం అభివృద్ధికి కలిసి నడుద్దాం

- సేవాభావం ఉన్న అన్నా రాంబాబు ను గెలిపించండి
- యువనేత అన్నా చైతన్య



2..లో

## వైకాపా ఓటమే లక్ష్యంగా పనిచేద్దాం

- నవరత్నాల తో గెలవచ్చుగా... ప్యాకేజీలు ఎందుకు?
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల



2..లో

## గిద్దలూరు మండలంలో టీడీపీకి ఝలక్

- ఊర్లకు ఊర్లు ఊడ్చేస్తున్న కేపి



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలో టీడీపీకి వైసిపి ఝలక్ ఇచ్చింది.గిద్దలూరు వైసీపీ ఇంచార్జి,ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో వైసీపీ లోకి కొనసాగుతున్న వలసల జోరుతో,

2..లో

# మార్కాపురం అభివృద్ధికి కలిసి నడుద్దాం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రజలకు మంచి చేయాలనే సేవాగుణం కలిగిన తన తండ్రి అన్నా రాంబాబును రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి మార్కాపురం అభివృద్ధికి పాటుపడదామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని 5వ వార్డులోని హరిజనవాడ, చెన్నకేశవస్వామి గుడి లైన్ ప్రాంతాలోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురంవైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ సొంత నిధులతో పలువురికి సహాయం చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నా రాంబాబు కు మార్కాపురం ప్రజలందరూ అండగా ఉండి భారీ మెజారిటీ తో గెలిపించు కుందామన్నారు. మార్కాపురం పట్టణ అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం ద్వారా మన పట్టణ అభివృద్ధి కి పాటుపడదామని కోరారు. పెత్తందారులందరూ ఏకమై సీఎం జగనన్న ను ఓడించాలని చూస్తున్నారని వారి ఆటలు ఇకసాగవని ప్రజలే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు జగనన్న చేస్తున్న కృషిని ప్రజలేవరూ మరువలేనిదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో తిరిగి జగనన్నను సీఎంగా ఎన్నుకోవడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తన తండ్రి గెలుపుకోసం మండుటెండను సైతం లెక్కచేయకుండా కృష్ణ చైతన్య మార్కాపురం లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడిని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపాలిటీ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, 5వ వార్డు కౌన్సిలర్ ముంగమూరి శ్రీనివాస్,వైసీపీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు మండలంలో టీడీపీకి ఝలక్

మొదటి పేజీ తరువాయి

టీడీపీ, జనసేన పార్టీలు ఢీలా పడ్డాయి. గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట తండా పంచాయతీకీ చెందిన సుమారు 40 కుటుంబాలు టీడీపీకి, జనసేన పార్టీకి గుడ్ బై చెపుతూ గిద్దలూరు వైసీపీఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కెపి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ అన్ని సర్వేలు వైకాపా మరోసారి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేస్తున్నాయని అన్నారు గిద్దలూరు నుంచి మరోసారి వైకాపా ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పంతులు మెస్
యస్.యస్.నగర్,
ఆర్టిసి బస్టాండ్ ఎదురు , మార్కాపురం

# వైకాపా ఓటమే లక్ష్యంగా పనిచేద్దాం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం:వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఏదోలా అధికారం నిలబెట్టుకునేందుకు తాపత్రయపడుతుందని, వైకాపా ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం అని ఎన్డీఏ పక్షాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో జనసేన, బీజేపీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.కందుల మాట్లాడుతూ నవరత్నల పథకాలు ప్రజలకు నచ్చి ఉంటే,మీ పార్టీ అధికారంలోకి వస్తుంది కదా..మరి ఎందుకు ప్యాకేజీలు ఇస్తూ, నాయకులను కొనుగోలు చేస్తున్నారు అని ప్రశ్నించారు.చేసింది ఏమిలేక పోవడంతో, వైకాపా అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేసి, గెలవడం కోసమే పరితపిస్తుందని ఆరోపించారు. మా మూడు పార్టీలు కలిసి మెలిసి పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు.మా పార్టీ లు వాలంటీర్ వ్యవస్థ కు వ్యతిరేకం కాదని అయితే కొన్ని సవరణలు అవసరం అని అన్నారు.జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ తప్పుడు హామీల ద్వారా వైకాపా అధికారంలోకి రావాలని కలలు కంటుందన్నారు.వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ఎలా జాతికి అంకితం చేస్తారని నిలదీశారు. బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ తోనే సాధ్యం అని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇది మాటల ప్రభుత్వం అని, వైకాపా పాలనను విమర్శించారు. జలకళ పథకం లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన దోపిడికి పాల్పడిందని ఆరోపించారు. మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, మౌలాలి,నాలి కొండయ్య,బీజేపీ నాయకులు బొంతల కృష్ణ, పైడిమర్రి రామచంద్ర,రాజ శ్రీకాంత్,జనసేన నాయకులు సాధిక్, సురేష్, కాశీ రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే తల్లికి వందనం పథకం ద్వారా

# ఏటా 15 వేల రూపాయలు

**- ఇంటింటి ప్రచారంలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల సతీమణి పుష్పలీల**



అగ్ని న్యూస్,గిద్దలూరు:ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్న ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున తల్లి ఖాతాలో జమ చేయటం జరుగుతుందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల మహిళలకు వివరించారు.గిద్దలూరు పట్టణంలో 7వ రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 10వార్డులో పోలీస్ స్టేషన్ వీధి, కోటగడ్డ వీధి, అంకాళమ్మ వీధి, శర్మ వీధి, గుర్రెడ్డి కాంప్లెక్స్ వీధుల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు టీడీపీ జనసేన బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరులో స్థానికంగా నివాసం ఉండే తమకు మద్దతుగా నిలిచి ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో శాసన సభ్యులుగా ఉన్న అశోక్ రెడ్డి పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశారని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా స్థానికంగా నివాసం ఉండే తమకు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీజేపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి కి ఘన స్వాగతం పలికిన తురిమెళ్ళ



అగ్ని న్యూస్,కంభం: మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి గిద్దలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, మాజీ ఏ ఎం సీ చైర్మన్లు , ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కెపి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే జగనన్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు 2019లో మాదిరిగా మరోసారి గిద్దలూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి అడ్డాగ నిరూపించాలని కోరారు.

## కాటంరాజు తిరునాళ్ళ మహోత్సవానికి రండి

**- భక్తులకు ఆహ్వానం పలికిన కమిటీ చైర్మన్**



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం అధ్యక్షులు ఓ.వెంకటయ్య అధ్యక్షతన కాటంరాజు తిరునాళ్ళ కరపత్రాలను కమిటీ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాటంరాజు దేవస్థానం అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ హాజరయ్యారు. ఈనెల 8 న జరగబోవు కాటంరాజు తిరుణాళ్ళ మహోత్సవానికి గిద్దలూరు నియోజకవర్గం నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై కాటంరాజు స్వామి కృపా-కటాక్షాలను పొందాలని ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాటంరాజు తిరునాళ్ళను వైభవంగా,ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. ఉపాధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ తిరునాళ్ళ మహోత్సవానికి విచ్చేయు భక్తులందరికీ ప్రసాద వితరణ, మంచినీటి సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు ఈతిరుణాళ్ళకు కాటంరాజు భక్తులు, యాదవులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు గోపాల్ యాదవ్, రాజు యాదవ్, చల్లా కృష్ణ యాదవ్, సూర్య నారాయణలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీరయ్య యాదవ్, విజయ రామ రాజు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, రాజయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో మేమంతా సిద్ధం బస్సుయాత్ర షెడ్యూల్ ఇదీ




అగ్ని న్యూస్, ఒంగోలు: వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రకాశం జిల్లాలోకి శనివారం ప్రవేశించనుంది. ఉదయం 9 గంటలకు నెల్లూరు జిల్లా కావలిలో సాయంత్రం 3గంటలకు బహిరంగసభలో పాల్గొంటారు ఆ తర్వాత ఏలూరుపాడు, ఉలవపాడు, సింగరాయకొండ, ఒగురు, కందుకూరు, పొన్నలూరు, వెంకుపాలెం మీదుగా జువ్విగుంట క్రాస్ వద్ద రాత్రిబసకు చేరుకుంటారని సీఎం ప్రోగ్రాంల కోఆర్డినేటర్ తలశిల రఘురాం చెప్పారు.

# వైసీపీ కంచుకోటలో తెలుగుదేశం పాగా

**- వరుస చేరికలతో అధికార పార్టీకీ గుబులు**



అగ్ని న్యూస్, అర్ధవీడు: మండల వైసీపీకీ తెలుగుదేశం పార్టీ గుబులు పుట్టిస్తోంది. మండలంలో టీడీపీలోకి వరుస చేరికలతో వైసీపీ కంచుకోటగా ఉన్న అర్ధవీడులో ప్రస్తుతం తెలుగుదేశం తన పంజావిసురుతూ ముందుకు దూసుకుపోతుంది. ఇటీవల వైసిపిని వీడిన ఎంపీపీ, మండల ముఖ్య నాయకుల బాటలోనే మండలంలోని మరి కొంతమంది ముఖ్య నాయకులు అధికార పార్టీకి గుడ్ బై చెపుతున్నారు. శుక్రవారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుమారుడు రాఘవ రెడ్డి ల సమక్షంలో అర్ధవీడు వైసీపీ ముఖ్య నాయకుడు, మండల మాజీ ఎంపీపీ పాలుగుళ్ల పురుషోత్తమ రెడ్డి, తన ఆధ్వర్యంలో ఒక వైస్ సర్పంచ్, ఇద్దరు వార్డు మెంబర్లు, 100 కుటుంబాలతో సహా అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి టీడీపీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అర్ధవీడు మండలంలో వైసీపీ కీలక నేతలు టీడీపీలోకి రావటం, మండలంలో అధికార పార్టీకి కునుకులేకుండా చేస్తుందని, వైసీపీ కంచుకోటలో తెలుగుదేశం జెండా పాతటం ఖాయమంటున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన వారిలో అర్ధవీడు వైస్ సర్పంచ్ సిరివెళ్ల బాలయ్య, వార్డ్ మెంబర్ మద్దెర్ల గాలెమ్మ, మద్దెర్ల చిన్న సుబ్బారాయుడు, వర్రా రాములు, షేక్ వలి, కీర్తి, వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ తోట చిన్నసుబ్బరాయుడు, ఓర్సు రమణయ్య, చందా రంగసుబ్బయ్య, దూదేకుల ఖాసీం పీరా, రేగలగడ్డ గోపి, ముక్కు శ్రీరాములు, వర్రా శ్రీనివాసులు, రెడ్డిచెర్ల చిన్నన్న, దేవరాజుగట్టు శ్రీను, దిబ్బగాళ్ల సాయి, దేవరాజుగట్టు ఏడుకొండలు, కీర్తి (ఆటో) వెంకటేశ్వర్లు, దిబ్బగాళ్ల నెమిలిగుండం, కీర్తి రమణ, దిబ్బగాళ్ల రంగప్రసాద్, పొలిశెట్టి రంగస్వామి, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ సుమిత్ సునీల్



అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గరుడ్ సుమిత్ సునీల్ బాధ్యతల స్వీకరణ అనంతరం శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు జిల్లా లో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు.ఎన్నికల నిర్వహణ, నిఘా పై కొద్దిసేపు మాట్లాడుకుంటున్నారు.

# టీడీపీ లో చేరిన 20 వైసీపీ కుటుంబాలు





అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, వారి సోదరులు కందుల వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో లో మండలం లోని రేగుమానిపల్లి పంచాయతీలోని మర్రిపాలెం,గుర్రాలమడుగు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, తెలుగు దేశం పార్టీ లో చేరారు.శుక్రవారం ఇంటింటికి మన కందుల కార్యక్రమంలో భాగంగా పార్టీ లోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారిలో పిన్నబోయిన బాలయ్య, మొవ్వ బాలు, బువ్వ పిచ్చయ్య, ముువ్వ వెంకటసుబ్బయ్య, ముువ్వ పెద్ద కాశయ్య, ముువ్వ చిలకాశయ్య, ముువ్వ రాధా, ముువ్వ పార్వతమ్మ, ముువ్వ తిరుపతయ్య, బోణం కేశవులు, బోనం గోపి, తాతన బోయిన బాలకృష్ణ, కర్ణ చిన్న కొండ య్య మొదలగు 20 కుటుంబాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మారబోయిన బాబురావు, ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, కామసాని రామిరెడ్డి, భున ,బోరి గొర్ల బాలయ్య బాషాపతి నాయుడు పాల్గొన్నారు.

# చైతన్య రథం ప్రారంభించి ప్రచారాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు

## - కనీవినీ ఎరుగని రీతిలో ప్రారంభమైన ప్రచారం





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు,టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర తో కలిసి ప్రచార రథం ప్రారంభించారు.ఎరిక్షన్ బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా సర్వమత ప్రార్థనలు చేసి చైతన్య రాధాన్ని ప్రారంభించారు. అనంతరం యర్రగొండపాలెం పట్టణంలో భారీ టిడిపి శ్రేణుల మధ్య ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ని, ఎమ్మెల్యే గా తనను గెలిపించాలని ఎరిక్షన్ బాబు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ముండ్లమూరు లో వైకాపా కు షాక్



అగ్ని న్యూస్,దర్శి: నియోజకవర్గం లోని ముండ్లమూరు మండలంలో వైకాపా కు షాక్ తగిలింది. మండలంలోని నాయుడుపాలెం పంచాయతీ పెదరావిపాడు ఎస్సీ కాలనీకి చెందిన 15 మంది వైకాపాను వీడి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో తెదేపాలో చేరారు.భవిష్యత్తులో మరింత మంది టీడీపీ లో చేరుతారని లక్ష్మీ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తుంది అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# టిడిపి సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో కందుల రోహిత్ రెడ్డి



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలోని నాయుడుపల్లి కాలనీలో నిర్వహించిన శంఖారావంలో కందుల రోహిత్ రెడ్డి, రావి కపిల్ రెడ్డి పాల్గొని టీడీపీ సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. టీడీపీ కి ఓటు వేసి కందుల నారాయణ రెడ్డి గెలుపు కు సహకరించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని టీడీపీ నాయకులు తెలిపారు. ప్రతి ఇంటికి యేడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 నగదు ఇస్తారన్నారు. రైతుకు రూ.20వేలు పెట్టుబడి నిధి, తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.15 వేలు నగదు తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు. రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ ఆగడాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, టిడిపి మండల నాయకులు ఈర్ల వెంకటయ్య, కాలంగి పెద్ద శ్రీనివాసులు, తర్లుపాడు మండల యూత్ ఉపాధ్యక్షులు షైక్ ఖైరు, బొంబాయి వలి, తర్లుపాడు గ్రామ కమిటీ సభ్యులు ఈర్ల పెద్ద కాశయ్య, మాజీ మండల అధ్యక్షులు అంగిరేకుల బాలకోటయ్య, సీనియర్ నాయకులు కుందురు చిన్న కాసిరెడ్డి, కొలగట్ల గంగాధర్ రెడ్డి, ఈర్ల శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు ఐటీడీపీ గ్రామ అధ్యక్షులు శ్యామ్, బన్నీ, బెనర్జీ, గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బూత్ ఇన్చార్జీలే విజయ సారధులు






**- దామచర్ల ..,మాగుంట**

అగ్ని న్యూస్, ఒంగోలు: వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావాలంటే బూత్ ఇన్చార్జీలే విజయ సారధులు గా మారాలని ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్,ఎంపీఅభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలు స్పష్టం చేశారు.ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్‌హల్ నందు క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జిలతో, ఒంగోలు నగర కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ , బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని 4వ డివిజన్ ఇస్లాంపేట మక్కా మసీద్ నందు మైనారిటీ సోదరలతో ఆత్మీయ కలియక కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి,అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్,షేక్‌రియాజ్ తో కలిసి పాల్గొన్నారు.నగరంలోని 33వ డివిజన్ నందు టీడీపీ నాయకులు టీవీ శ్రీరాంమూర్తి గృహప్రవేశ కార్యక్రమం లో, నగరంలోని టీటీడి ఫంక్షన్ హల్ నందు రావిపాటి రమణయ్య కుమార్తె వివాహ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఉదయం బద్వీడులో ... మధ్యాహ్నం బి చెర్లోపల్లె లో...

**- నేడు తాటిపర్తి ఎన్నికల ప్రచారము**



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం బద్వీడు పంచాయతీ లో మధ్యాహ్నం బి.చేర్లోపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని వైసిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారధులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



## ఎస్టియు ఆధ్వర్యంలో

### వీణ విజయరామరాజు జగ్జీవన్ రాం లకు నివాళులు




అగ్ని న్యూస్, మార్కాపురం:స్వర్గీయ వీణ విజయరామరాజు వర్ధంతిని,స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా వారిరువురి చిత్ర పటాలకు ఎస్టీయు మార్కాపురండివిజన్ పరిధిలోని ప్రాంతీయ మండలాల కార్యవర్గ సభ్యులు ఘనంగా స్థానిక కోర్ట్ సెంటర్ నందు గల ఎస్టియు డివిజన్ కార్యాలయము నందు జరిగిన కార్యక్రమంలో వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే యూసఫ్ షరీఫ్, మార్కాపురం తర్లుపాడు అధ్యక్షులు టీవీ రమణ, కే జగన్ బాబు, ఆర్థిక కార్యదర్శులు ఎన్ రవికు మార్ఎం విజయ శేఖర్, జిల్లా కౌన్సిలర్ పత్తిపాటి హనుమంత ఆచారి, మండల కార్యవర్గ సభ్యులు నంద్యాల అమరేశ్వరుడు, కాటమాల ప్రసాదు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి 15 కుటుంబాలు

## ఎమ్మెల్యే అన్నా సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిక







**- వైస్సార్సీపీ లో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించిన మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా**

అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని తూము కుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న 15 కుటుంబాలకు చెందిన టీడీపీ మద్దతుదారులు శుక్రవారం మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే అన్నా పార్టీ కండువాలు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి కృషి చేస్తామన్నారు. పార్టీ లో చేరిన వారిలో ఏండ్లూరి యోను, ఎండూరి సారయ్య, ఏండ్లూరి శాంసన్, ఏండ్లూరి మత్తయ్య,కుంచం రోశయ్య, కుంచం రమేష్,కుంచం నగేష్, జి. రూపేష్, ఎర్రగుంట్ల మరియమ్మ, ఏండ్లూరి పోలయ్య, కుంచెం బాలమ్మ, ఎండూరి అమృత్, ఏండ్లూరి ఇశ్రాయేలు, తదితరులు ఉన్నారు.



# వైసీపీని వీడిన కాపు సంఘం ముఖ్య నేతలు



- మాగుంట, ముత్తుముల సమక్షంలో టీడీపీలో భారీగా చేరిన కాపులు

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు లో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. నియోజకవర్గ కాపు సంఘం ముఖ్య నాయకులంతా మూకుమ్మడిగా అధికార వైసీపీకి గుడ్ బై చెబుతూ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డులో గంగాభవాని కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి సమక్షంలో నియోజకవర్గ కాపు సంఘం కీలక నేత, కాపు సంఘం మాజీ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు, కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కాపు సంఘం ముఖ్య నాయకులు, 400 కాపు కుటుంబాలతో సహా అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. వైసిపిని వీడిన వారందరికీ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ జనసేన బీజేపీల కూటమి బలం మరింత పెరిగిందని రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక మెజార్టీ తథ్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన కాపు నాయకులు రాస బాలుడు, సూరె కొండయ్య, సిఐ కొండయ్య, గోనుగుండ్ల బాల నరసయ్య, యల్లా శివ ప్రసాద్, యల్లా కోటయ్య, యల్లా క్రిష్ణ, యల్లా సుబ్బారాయుడు, యల్లా శివరంగస్వామి, యగటిల రంగస్వామి, యగటిల రంగ నాయకులు, బి.నెమలి గుండం, ముద్దర్ల వెంకటేశ్వర్లు, తంబూరి నాగయ్య, పోరుమామిళ్ల వెంకట సుబ్బయ్య, జొన్నలగడ్డ వెంకట రమణ, షేక్ రఫీ, షేక్ నూరుల్ల, వంగిటి నవీన్, మాలపాటి సత్యం, డి.రమణ, వి.తిరుపతయ్య, వి.మల్లియస్.ఖాదర్ వలి, బెట్టి శ్రీను, అనురాజుల చంటి, లింగయ్య, పార్శ రంగస్వామి, పార్శ రామ లింగస్వామి, మోడీగిరి యర్రన్న, తదితరులు పాల్గొన్నారు.


# ఇఫ్తార్ విందులో పాల్గొన్న అన్నా రాంబాబు



అగ్ని న్యూస్, మార్కాపురం: స్థానిక ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాసాలు చక్కగా ఆచరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షంషిర్ అలీ బేగ్, కళాశాల డైరెక్టర్ మసూద్ , వైసీపీ నాయకులు డాక్టర్ మఖ్బుల్ బాష,ఫర్వతుల్లా బేగ్,కరిం బాషా,కార్యకర్తలు, పాల్గొన్నారు.



## అన్నవరం గ్రామంలో ప్రచారం నిర్వహించిన కందుల విఘ్నేష్



అగ్ని న్యూస్, పొదిలి: మండలంలోని అన్నవరం గ్రామంలో యువనేత కందుల విఘ్నేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం లో భాగంగా మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని గెలిపించాలని ఆయన తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, అన్నవరం గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నల్లకాలువ ...రావిపాడు లలో పర్యటించిన కెపీ



అగ్ని న్యూస్, కంభం: మండలం లోని నల్లకాలువ,రావిపాడు పంచాయతీ పరిధిలో గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జున రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచి,సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించినారని,మరల జగనన్న నే ముఖ్యమంత్రి గా ఆశీర్వదించాలని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయుటకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గా మీ కుందూరు నాగార్జున రెడ్డి నీ , ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నీ ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ,వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమం లో వై సి పి కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు,సీనియర్ నాయకులు ,మహిళలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)